అప్పులు తీర్చలేక యువకుడు ఆత్మహత్య

మన్సూరాబాద్, ఆగస్టు 31: బెట్టింగులకు పాల్పడుతూ చేసిన అప్పులు తీర్చలేక ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలం, తొండ గ్రామానికి చెందిన కన్‌మంత్ రెడ్డి కృష్ణారెడ్డి, శోభ దంపతుల చిన్న కుమారుడు కన్‌మంత్‌రెడ్డి సందీప్‌రెడ్డి (25) వృత్తిరీత్య స్విగ్గీ డెలివరీ బాయ్‌గా పని చేసేవాడు. ఈ మధ్యన ఉద్యోగం మానేసి ఇంటి పట్టునే ఉంటూ బెట్టింగ్‌లు కాస్తూ అప్పుల్లో కూరుకుపోయాడు. అప్పులు తీర్చేందుకు సొంతూరిలో ఉన్న పొలం పాస్ బుక్‌లను బ్యాంకులో తాకట్టు పెట్టి డబ్బులు ఇవ్వాలని సందీప్‌రెడ్డి గత కొంత కాలంగా తల్లిదండ్రులను వేదించ సాగాడు. తల్లిదండ్రులు అందుకు ఒప్పుకోలేదు. శుక్రవారం రాత్రి పడుకునేందుకు తన గదిలోకి వెళ్లిన సందీప్‌రెడ్డి శనివారం మధ్యహ్నం 3:30 గంటల వరకు బయటకు రాలేదు. అనుమానంతో కిటికీలో నుంచి రూమ్‌లోకి చూడగా రేకుల కింద ఉండే పైపుకు చీరతో ఉరి వేసుకుని కనిపించాడు. స్థానికుల సహకారంతో సందీప్‌రెడ్డిని కిందకు దించి చూడగా అప్పటికే మృతి చెందాడు. బెట్టింగులకు పాల్పడి చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపంతో తమ కుమారుడు మృతి చెంది ఉంటాడని మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంత

కొత్తపేటలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

మన్సూరాబాద్, ఆగస్టు 31: ఆధ్యాత్మికమైన సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. కొత్తపేటలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సామూహిక శ్రీ దేవి కర్పమల సోత్ర పారాయణం, మంత్ర పుష్ప నీరాజనం తదితర పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజుల రాజు, రాంనారాయణ, పురుషోత్తంగుప్తా, నీల శ్రీధర్, రమణయ్య, లోకేశ్‌గుప్తా, భువనగిరి శ్రీనివాస్, వడ్డేపల్లి అంజయ్య, స్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేదునూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

కందుకూరు, ఆగస్టు 31: నేదునూరు అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఆ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శనివారం మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని కలిసి సమస్యలు విన్నవించిన అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు. గ్రామానికి కావాల్సిన నిధులను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు, సీఆర్ఆర్ నిధుల నుంచి రూ.45లక్షలు, ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.15లక్షలు, సోలిపేట రంగారెడ్డి బావినుంచి మద్దెల కుంట తండా వరకు 7కిలో మీటర్ల వరకు దూరం వరకు బీటీ రహదారి నిర్మించడానికి రూ.8కోట్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులను మంజూరు చేయించాలని కోరినట్లు మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కో-ఆర్డినేటర్ ఎండీ అష్జల్ బేగ్, గ్రామ అధ్యక్షుడు బొర్ర సురేశ్ తెలిపారు. సమావేశంలో సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, దర్శన్, అంకాగాళ్ల రాకేశ్ పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందవద్దు..

రైతులకు రుణమాఫీ పత్రాలను అందజేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు

కందుకూరు, ఆగస్టు 31: రంగారెడ్డి జిల్లాలో ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడానికి కృషి చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు తెలిపారు. శనివారం మండల పరిధిలోని పులిమామిడి రైతు వేదికలో రేషన్ కార్డు లేక రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలో ఎంత మంది రుణం తీసుకున్న రూ.2లక్షల వరకు మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందని చెప్పారు. రుణమాఫీ కావడంలో జాప్యం జరిగితే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటికే వ్యవసాయ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేస్తున్నట్లు వివరించారు. రుణమాఫీ కాని రైతులు సమాచారం వ్యవసాయ అధికారులకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ మోహన్, పీఏసీఎస్ డైరెక్టర్ సత్తినేని వెంకట్‌రాంరెడ్డి, ఏఈఓ శ్రీహరి, రైతులు రాజిరెడ్డి, రామ్‌రెడ్డి, మల్లప్ప, మంగ్య నాయక్, పెంటయ్య, పెంటయ్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ఫారం నం. URC-2

కంపెనీల చట్టం, 2013లోని (సెక్షన్ 374 (b) కు అనుగుణంగా) చాప్టర్ XXI లోని పార్ట్ I మరియు కంపెనీస్ (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014లోని రూల్ 4(1) క్రింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇస్తూ ప్రకటన

"శ్రీ సిద్ధార్థ కన్సల్టెన్సీ" భాగస్వామ్య సంస్థను కంపెనీ లిమిటెడ్ బై షేర్స్‌గా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI లోని పార్ట్ I క్రింద నమోదు కావచ్చునని సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), సెక్టార్ 5, IMT మానేసర్, జిల్లా గుర్గావ్ (హర్యానా)-122050 వద్ద కంపెనీల రిజిస్ట్రార్‌కు దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించబడినదని కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366లోని సబ్ సెక్షన్ (2)కు అనుగుణంగా నోటీసు ఇవ్వడమైనది.

2. కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నాయి:

1. సివిల్ కన్‌స్ట్రక్షన్ పని ప్రణాళిక, డిజైన్, డ్రాయింగ్ మరియు అంచనాల తయారీ చేపట్టుట, గవర్నమెంట్ మరియు ప్రైవేట్ సెక్టార్స్ యొక్క అన్ని రకాల నిర్మాణ సివిల్ పనులు, సివిల్, ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ మెటీరియల్స్ సరఫరా, సివిల్ కన్‌స్ట్రక్షన్ పని ప్రమోట్ చేయుట మరియు నిర్మించబడిన బిల్డింగ్ కొనుగోలు చేయుట మరియు విక్రయించుట, సివిల్ కన్సల్టెన్సీ ఏర్పాటుచేయుట, టెండర్స్‌లో పాల్గొనుట, టెండర్ లైదా ఇతరవిధంగా కొనుగోలు చేయబడిన పాత బిల్డింగ్స్ కూలగొట్టుట మరియు విక్రయించుట.
2. మ్యానుఫ్యాక్చర్ వ్యాపారంలో పాల్గొనడానికి, ఇంజినీరింగ్, కాంట్రాక్టింగ్ మరియు కన్‌స్ట్రక్షన్ ఏజెంట్స్‌గా కొనుగోలు చేయుట, విక్రయించుట లేదా వ్యవహరించుట, డిజైన్, మ్యానుఫ్యాక్షరింగ్, కన్‌స్ట్రక్షన్, స్థాపన, మార్పు, ప్లాంట్స్, బిల్డింగ్స్, దారులు మరమ్మతులు మరియు స్థాపన, పనులు, సిస్టమ్స్ మరియు మెకానికల్, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ మెషినరీ, ఎక్విప్‌మెంట్ ఉపకరణాలు మరియు డిజైన్‌లు మరియు మ్యానుఫ్యాక్షర్, విక్రయించుట, కొనుగోలు చేయుట, వ్యవహరించుట, ఇంజినీరింగ్, కాంట్రాక్టింగ్ మరియు కన్‌స్ట్రక్షన్ కొరకు అవసరమైన ఏదేని మెటీరియల్ మరియు ఉపకరణాల ప్రాసెస్ తో సహా.
3. కాంట్రాక్టర్స్, సబ్-కాంట్రాక్టర్స్, క్వాసీ కాంట్రాక్టర్స్ వ్యాపారం చేపట్టుట మరియు కన్‌స్ట్రక్షన్, మోడిఫికేషన్, నవీకరణ, మరమ్మతులు, మార్పు, కన్‌స్ట్రక్షన్, తొలగించుట, రీడెకరేషన్, రీడిజైనింగ్, ఎన్‌లార్జింగ్, మెరుగుపరుచుట మరియు సివిల్‌పని, ఏదేని ఉపయోగానికి బిల్డింగ్ డిజైనింగ్‌కు సంబంధించి కాంట్రాక్ట్స్ మరియు సబ్ కాంట్రాక్ట్స్ చేపట్టుట.
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క ముసాయిదా మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని ఆఫీస్: డోర్ నెం.7-4-12/1, తిరుమల నగర్, బైరమల్‌గూడ, హైదరాబాద్-500079 వద్ద తనిఖీ చేసుకొవచ్చును.
4. ఈ దరఖాస్తుకు అభ్యంతరం తెలిపే ఎవరైనా వ్యక్తి తమ అభ్యంతరాన్ని వ్రాతపూర్వకంగా రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), సెక్టార్ 5, IMT మానేసర్, గుర్గావ్ జిల్లా (హర్యానా) -122050 వారికి నమోదిత కార్యాలయం వద్ద కంపెనీకి ఒక కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోగా తెలుపవచ్చును.

తేదీ: 27.08.2024
దరఖాస్తుదారు పేరు(లు)
1. మేలం రాజశేఖర్
2. మేలం శ్రీజ



గణేశ్ మండప నిర్వాహకుల సమావేశంలో మాట్లాడుతన్న ఏసీపీ కాశీరెడ్డి

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

వనస్థలిపురం, ఆగస్టు 31: ప్రజలు గణేశ్ ఉత్సవాలను ఆనందంగా, శాంతియుతంగా జరుపుకోవాలని వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి అన్నారు. శనివారం ఉత్సవ నిర్వాహకులు, కాలనీ సంక్షేమ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ అనుమతి తీసుకోవాలని సూచించారు. సూచించిన సమయాల తర్వాత లౌడ్ స్పీకర్లు వాడవద్దన్నారు. ప్రతీ మండపం వద్ద రాత్రి పూట కాపలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలు నిర్వహించుకునేందుకు పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.

గణపతి మండపానికి విరాళం..

మన్సూరాబాద్, ఆగస్టు 31: వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి సూచించారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి కాస్మోపాలిటన్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న వినాయక మండపానికి ఆయన తన సొంత నిధులు రూ.లక్షను కమిటీ సభ్యులకు శనివారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. వినాయక నవరాత్రులతో పాటు నిమజ్జనాలను ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలోని కొలనులో వినాయక నిమజ్జనాల కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాస్మోపాలిటన్ కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీనర్సింహ, గంజి సత్తయ్య, శ్రీనివాసరావు, కుంట్ల సుధాకర్, జ్ఞానేశ్వర్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



కాస్మోపాలిటన్ కాలనీలో వినాయక మండప నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

వనస్థలిపురం, ఆగస్టు 31: తుఫాను, భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. శనివారం డివిజన్‌లోని ముంపు ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎలాంటి సమస్య తలెత్తకుండా సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామన్నారు. నాలాలు, డ్రైనేజీలు పొంగితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికంగా వరద ఉన్నచోట వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏపీఎస్‌బీ కాలనీ, ద్వారకాతిరుమల కాలనీ, రెడ్డి కాలనీ, సాగర్ ఎన్‌క్లేవ్, పోచమ్మగడ్డ కాలనీల్లో ప్రజలను అప్రమత్తంగా చేశారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ బిక్కు నాయక్, సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు కాలనీల్లో పర్యటిస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్

పెన్షన్ విద్రోహదినాన్ని జయప్రదం చేయాలి

వనస్థలిపురం, ఆగస్టు 31: సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యాసాని కరుణాకర్‌రెడ్డి అన్నారు. స్థానికంగా జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004 సెప్టెంబర్ 1న కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ పేరుతో ఉద్యోగులను అభద్రతకు గురిచేసిందన్నారు. పాత పెన్షన్ విధానాన్ని తీసివేసి, దాని స్థానంలో కాంట్రిభూటరీ పెన్షన్ పేరుతో తీసుకువచ్చారన్నారు. దీని వలన లక్షలాది మంది ఉద్యోగులు మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు. ఆదివారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు. పాత పెన్షన్ విధానాన్ని సాధించుకునే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న కరుణాకర్‌రెడ్డి

అధికారులు ప్రజల మన్ననలు పొందాలి

కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ శశాంక

కందుకూరు, ఆగస్టు 31: అధికారులు ప్రజల మన్ననలు పొందాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్ శనివారం పదవీ విరమణ పొందడంతో ఆయన స్వయంగా ఆర్డీవో కార్యాలయానికి వచ్చి శాలువాతో సన్మానించిన అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారులకు పదవీ విరమణ తప్పదని.. పదవిలో ఉన్నంత కాలం ప్రజలతో మమేకమై పని చేయాలి కోరారు. నిరంతరం ప్రజలకు సేవ చేయాలని కోరారు. ప్రజలతో కలిసి మెలిసి ఉన్న అధికారులు చిరస్థాయిగా గుర్తింపు ఉంటారని పేర్కొన్నారు. పదవులు ముఖ్యం కాదని ప్రజాసేవ ముఖ్యమని తెలిపారు. పదవులు శాశ్వతం కాదని చెప్పారు. శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని కోరారు. కార్యక్రమంలో కందుకూరు, కడ్తాల్ మండలాల తాసీల్దార్లు గోపాల్, ముంతాజ్, ఎంపీడీలు సరిత, వెంకట్ రాములు, ఆర్డీఓ, తాసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 31: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ కోర్సుల ఆరో సెమిస్టర్ ఇన్‌స్టంట్, మేకప్ పరీక్ష ఫీజును ఈనెల 12వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 19వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ప్రీ పీహెచ్‌డీ పరీక్ష జవాబు పత్రాల నకలుకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 31: ఓయూ పరిధిలోని అన్ని ఫ్యాకల్టీల పరిధిలోని అన్ని విభాగాల ప్రీ పీహెచ్‌డీ పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ పీహెచ్‌డీ కోర్స్ వర్క్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1,000 చొప్పున చెల్లించి ఈ నెల 17వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.10,000 చొప్పున చెల్లించి ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

టైర్ రేసింగ్ పోటీల్లో కె.జెస్సీజాయ్ వర్ధినీ ఉత్తమ ప్రతిభ

జాన్సన్ గ్రామర్ స్కూల్ ఖేలోత్సవ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన జెస్సీజాయ్ వర్ధినీ

మన్సూరాబాద్, ఆగస్టు 31: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాన్సన్ గ్రామర్ స్కూల్, ఎల్బీనగర్, కుంట్లూరు బ్రాంచీల క్రీడా దినోత్సవ వేడుకలు ఖేలోత్సవ్‌లో కె.జెస్సీజాయ్ వర్ధినీ ఉత్తమ ప్రతిభ కనబర్చింది. రెండో తరగతి చదువుతున్న ఎల్బీనగర్‌కు చెందిన కె. జెస్సీ జాయ్ వర్ధినీ టైర్ రేసింగ్ పోటీల్లో మెరుగైన ప్రతిభ కనబర్చి బంగారు పతకాన్ని సాధించింది. మహిళా విభాగం తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ హెడ్, ఆలిండియా బేస్‌బాల్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ శ్వేత చేతుల మీదుగా పతకాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జాన్సన్ స్కూల్ హెడ్ డాక్టర్ మల్లికార్జున్, ప్రిన్సిపాల్ శేషులక్ష్మి, సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

చావునీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల తదితరులు

సైదాబాద్, ఆగస్టు 31: చావునీ డివిజన్ పరిధిలో రూ.59 లక్షల వ్యయంతో పలు ప్రాంతాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, సలార్ ఈ మిల్లత్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్స్ అభివృద్ధి పనులను శనివారం మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాతబస్తీవాసులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను పరిష్కరించటానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అందులో భాగంగా రూ.59లక్షలతో పూర్తిచేసిన పనులను ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. స్థానికులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో సలార్ ఈ మిల్లత్ ఆధ్వర్యంలో డ్రింకింగ్ వాటర్ ప్లాంట్స్‌ను ఏర్పాటు చేసి తాగునీటి ఇబ్బందులను తొలగిస్తున్నామని తెలిపారు. స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలను దశలవారీగా పరిష్కరించటానికి కృషి చేస్తున్నామని, ఇప్పటికే వాటి ప్రణాళికలు సిద్ధం చేసి నిధులకు మంజూరు పంపామని తెలిపారు. చావునీ కార్పొరేటర్ ఎం.ఎ. సలాం షాహిది, జీహెచ్ఎంసీ సిబ్బంది, ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

త్రిష్ట్ నిధులు విడుదలతో నేతన్నలకు లబ్ధి

చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌ను కలిసి ధన్యవాదాలు తెలుపుతున్న పున్న గణేశ్‌నేత తదితరులు

ఆర్కేపురం, ఆగస్టు 31: చేనేత కార్మికులకు ప్రయోజనం చేకూర్చే త్రిష్ట్ పథకానికి సంబంధించి రూ.90కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేయడంతో 36,133 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూరుతుందని పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ సంఘం అధ్యక్షుడు పున్న గణేశ్‌నేత హర్షం వ్యక్తం చేశారు. త్రిష్ట్ పథకానికి సంబంధించిన నిధులు విడుదలైన సందర్భంగా పున్న గణేశ్‌నేత నేతృత్వంలో నేతన్నలు చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యను సెక్రటేరియట్‌లో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేనేత కళాకారుల సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నదని, ఇప్పటికే నేతన్నల బీమా పథకానికి అవసర మైన నిధులు కూడా బీమా కంపెనీ వాళ్లకు చెల్లించిందని తెలిపారు. సెప్టెంబర్ రెండో వారంలో హైదరాబాద్‌లో ఒక సభ నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా త్రిష్ట్ పథక లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సంఘం అధ్యక్షుడు పున్న గణేశ్‌నేత మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న నేతన్నలకు త్రిష్ట్ నిధులతో కొద్దిపాటి ఊరట లభించిందని అందుకు సీఎం రేవంత్‌రెడ్డి, చేనేతశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బొమ్మ రఘురాంనేత, గుర్రం శ్రావణ్, గడ్డం లక్ష్మీనారాయణ, కౌకుంట్ల రవితేజ, తలాటి రమేశ్, జెల్ల సూర్యకాంత్, జెల్ల జగన్నాథం, జెల్ల నరేందర్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలి

పేదలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బడంగ్‌పేట, ఆగస్టు 31: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కుర్మల్‌గూడలోని జెవిఎన్ఎన్ఆర్ఎం కాలనీలో పేదలకు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి నిత్యావసర సరుకులు అందజేశారు. వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరుకులు అందజేసినందుకు వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, వికాస్ ఫౌండేషన్ సిబ్బంది ఉన్నారు.

లక్ష్యాన్ని ఎంచుకుని విద్యార్థులు ముందుకు సాగాలి

మన్సూరాబాద్, ఆగస్టు 31: లక్ష్యాన్ని ఎంచుకుని విద్యార్థులు ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ తెలిపారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని సిద్ధార్థ జూనియర్, డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే, గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎంఈ రెడ్డి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యాభోదనలు చేస్తూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిలదొక్కుకునేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కళాశాల యాజమాన్యాలదేనని తెలిపారు. ఫ్రెషర్స్ డే, గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శనివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎంఈ రెడ్డి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా

దిల్‌సుఖ్‌నగర్‌లోని సిద్ధార్థ కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ